SREE CHAITANYA
COLLEGE OF ENGINEERING
Approved by AICTE, Affiliated to JNTUH

SREE CHAITANYA EDUCATIONAL INSTITUTIONS

TAKSHASILA EDUCATIONAL SOCIETY
Estd.1997

# CAREER DEVELOPMENT CENTER

## PRESS COVERAGE FOR TAYANA SOFTWARE SOLUTIONS RECRUITMENT DRIVE ON 20-01-2016

### ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 15 మంది ఎంపిక



**ప్లేస్‌మెంట్‌కు ఎంపికైన విద్యార్థులు**

**తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ:** మండలంలోని శ్రీ చైతన్య కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో స్యాన్స్ పెరెల్ ఐటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 15మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఇందులో సుమారు 500 మంది పాల్గొనగా, రాతపరీక్ష, జీడీ, హెచ్‌ఆర్ రౌండ్స్ ద్వారా ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజు, సీడీసీ ఇన్‌చార్జి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సీడీసీ కోఆర్డినేటర్స్ జీ రమేశ్, చంద్రసేనాచారి, అశోక్‌జీ, రవి చైతన్య, భూమాచారి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**NAMASTE TELANGANA-20-01-2016**

# శ్రీచైతన్యలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

## 15 మంది విద్యార్థులు ఎంపిక



నియామక పత్రాలతో విద్యార్థులు

**నవతెలంగాణ-తిమ్మాపూర్**

మండలంలోని రామకృష్ణకాలనీలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 'స్యాన్స్ పెరెల్ ఐటి సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 15మంది విద్యార్థులను ఎంపికైనట్టు కళాశాల సెక్రటరి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజ్‌లు మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్ ఎంసీఏ విద్యార్థులు 500 మంది పాల్గొన్నారని, వారికి రాతపరీక్ష జీడి, హెచ్ రౌండ్స్ నిర్వహించినట్టు పేర్కొన్నారు. అనంతరం సిడిసి ఇన్‌చార్జి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాఫ్ట్‌వేర్ రంగంపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని అప్పుడే తగిన ఉద్యోగం పొందవచ్చున్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2 లక్షలు ఉంటుందని, వారు చెన్నైలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో సిడిసి కో-ఆర్డినేటర్స్ జి. రమేష్, చంద్రసేనచారి, అశోక్, రవి చైతన్య, భూమాచారి, కుమారస్వామి పాల్గొన్నారు.

**NAVA TELANGANA ON 22-01-2016**



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

# ప్రాంగణ నియామకాల్లో 15 మంది ఎంపిక

**అల్గునూర్, న్యూస్‌టుడే:** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య యంత్ర కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 'స్యాన్స్ పెరెల్ ఐటీ సర్వీసెస్ సంస్థ' గురువారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు ఇంజినీరింగ్, ఎంసీఏ విద్యార్థులకు నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకాల్లో సుమారు 500 మంది పాల్గొన్నారని పేర్కొన్నారు ఉద్యోగం సాధించిన విద్యార్థులను అభినందించారు కళాశాల ప్రిన్సిపళ్లు డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజు, సీడీసీ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు రమేష్ చంద్రసేనాచారి, అశోక్, రవిచైతన్య భూమాచారి కుమారస్వామి పాల్గొన్నారు

**EENADU -20-01-2016**